# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 24, మార్చి 2023 | 8 పేజీలు


## మంచిర్యాల జోన్ పోలీస్ ఆధ్వర్యంలో శాంతి సమావేశం



మతాలకు అతీతంగా పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి
-డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్

7వ పేజీలో...

# ఇక చాలు మీ పాలన

2 లో..



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హాథ్ సే హాథ్ జోడో యాత్ర ఎనిమిదో రోజుకు చేరింది. గురువారం నాటికి 123 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ఝరీ గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్, పీసీసీ సభ్యులు గణేష్ రాథోడ్, జనరల్ సెక్రటరీ సరస్వతి ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క కేక్ కట్ చేయడం జరిగింది. తర్వాత దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సుఖ్‌దేవ్, భగత్ సింగ్, రాజుగురువల 92వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించడం జరిగింది.

- -మీ పాలనకు చరమగీతం పాడుతాం
- -టీఎస్‌పిఎస్సి ప్రశ్నాపత్రాల లీకేజీ రాష్ట్రానికే సిగ్గుచేటు
- -రైతులకు విద్యార్థులకు అండగా మేమున్నాం
- -తాటాకు చప్పుళ్ళకు మేం వెరవ్వం

మల్లు భట్టి విక్రమార్క...

# గల్లికో బెల్ట్ షాపు మత్తులో అధికారులు



వివరాలు 2 లో..

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త** గ్రామాల్లో కిరాణా షాపులు మద్యం బెల్ట్ షాపులుగా మారిపోయాయి. మద్యం షాపుల యాజమాన్యలు అమ్మకాలు పెంచుకోవడానికి వారి పరిధిలో బెల్ట్ షాపులను ప్రోత్సాహిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏ గ్రామానికి పోయినా అక్కడ మద్యం బెల్ట్ షాపు తప్పకుండా ఉంటుంది.

- -కిరాణా షాపులే అడ్డాలుగా జోరుగా జీరో దందా
- -అధిక ధరలతో మందుబాబులను నిలువునా దోపిడి చేస్తున్న సిండికేట్స్
- -టార్గెట్లు నింపడానికి బెల్టు షాపులను ప్రోత్సాహిస్తున్న అధికారులు?

# వెదురు ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాం



2 లో..

... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి:** జిల్లాలో వెదురుతో తయారు చేసిన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తామని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి వెదురు తయారు చేసిన ఆఫీస్ ఫైల్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వెదురుతో తయారు చేసిన ఉత్పత్తులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.

# బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయాలకు సమిష్టిగా కృషిచేయాలి





2 లో..

- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

- అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి - ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజల్లో ఉండాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించేలా ప్రతీ ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# సిపిఆర్ శిక్షణ కార్యక్రమానికి హాజరైన మంత్రి

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త** నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో వైద్యశాఖ ఆధ్వర్యంలో లైఫ్ సేవింగ్ టెక్నిక్స్ సిపిఆర్‌పై గురువారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ సీపీర్‌పై అవగాహన కలిగి ఉండాలని మంత్రి తెలిపారు.



2 లో..

# గల్లి కో బెల్ట్ షాపు, మత్తులో అధికారులు

**మొదటిపేజీ తరువాయి :** ఈ విధంగా వేలల్లో ఉన్న బెల్ట్ షాపుల ద్వారా ప్రతి రోజూ అక్రమ మార్గంలో లక్షల్లో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఇదంతా ఎక్సైజ్ అధికారులకు తెలియదంటారా...? వారే ప్రోత్సాహజస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అధికారులు వారి వేతనాలకంటే మాముళ్ళే నాలుగింతలు వెనకేసు కుంటున్నారనే గుసగుసలు వినిపి స్తున్నాయి.

**జీరో దందాలో లిక్కర్ మాఫియా.**

నేడు జిల్లాలో అధికారులను శాసించేలా లిక్కర్ మాఫియా తయారైందనే విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి జిల్లా సరిహద్దు ప్రాంతంలో జీరో మద్యం ఏరులై పారుతుంది. పగలు రాత్రి అని తేడా లేకుండా లిక్కర్ జిల్లా సరిహద్దు దాటుతుందని సమాచారం. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నుంచి కల్తీ మద్యం రవాణా జరుగుతుందని సమాచారం. ప్రభుత్వా ఖజానాకు గండి పద్దా అధికారులకు కమీషన్లు, వ్యాపారులకు కాసులు కురిపంచడం వలన జీరో దందా జోరుగా సాగుతోందనే ప్రచారం జరుగుతోంది.

**--ప్రజారోగ్య పై పట్టింపేది...**

ఆరోగ్య తెలంగాణ కోసం కృషి చేస్తున్నామని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మధ్యానికి బానిసతను చేస్తోంది. అతీగాక అధికంగా ధరలు పెంచి నిలువు దోపిడి చేస్తున్నారు. మద్యానికి బానిసైన వారు జ్ఞాపకశక్తిని కోల్పోవడం, అనారోగ్య సమస్యలు, గుండె, ఊపిరితిత్తులు చెడిపోవడం, కిడ్నీలు దెబ్బతినడం, స్పృహ కోల్పోవడం, హార్ట్‌స్ట్రోక్ ప్రమాదం, వికారం, వాంతులు, వివిధ రకాల క్యాన్సర్లు బారిన పడే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోగనిరోధక శక్తి తగ్గిపోవడం, డిప్రెషన్, శరీరంలోని అవయవాలు చెడిపోవడం వంటివి జరుగుతాయని అందుకే మద్యపానం హానికరమని పేర్కొంటున్నారు. ఐతే మద్యం అమ్మకాల ద్వారానే రాష్ట్ర ఖజానా నింపాలనుకుంటున్న సర్కారు ప్రజలు ఆరోగ్యానికి విలువ ఇవ్వకపోవడం దురదృష్టం.



**----విచ్చలవిడి మద్యాన్ని అరికట్టాలి..**

ఇప్పటికైనా అధికారులు స్పందించి విచ్చలవిడి మద్యం అమ్మకాలను అరికట్టాలి. లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తాగుబోతులను చేసి సొమ్ము చేసుకుంటున్నదనే అపవాదు మూట కట్టుకుంటుంది. వందల్లో బార్ షాపులు ఉండగా, మద్యం దుకాణాల్లో పర్మిట్ రూముల ఏర్పాటు చేసి, మరీ తాగిస్తున్నారు. కంపు కొడుతున్న పర్మిట్ రూంలు మందుబాబులకు అదనంగా అనారోగ్యం కల్గిస్తున్నాయి. అధికారులు తీరు మార్చుకోవాలి లేనియెడల మద్యపానంపై తిరగబడేందుకు మహిళలు రోడ్డు మీదకు వచ్చే అవకాశం ఉంది. తాగిన మైకంలో మందుబాబులు ఎం చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఈ మధ్య కాలంలో జరిగిన నేరాలు ఎక్కువ మంది మద్యం సేవించి చేసినవే. ఇప్పటికైనా పాలకులు, అధికారులు కండ్లు తెరవాలని ప్రజలు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయానికి సమిష్టిగా కృషిచేయాలి

**మొదటిపేజీ తరువాయి :** ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నిర్మల్ నియోజకవర్గంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నేతృత్వంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే మొదటి ఆత్మీయ సమ్మేళనం నర్సాపూర్(జి) మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పార్టీని మరింత బలోపేతం దిశగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకుంటున్నామన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో 14 ఏళ్ల పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సాధించు కున్నామని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడలేనివిధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలనఉ అమలు చేస్తున్నామన్నారు. గత 9 ఏళ్లుగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నామని, రానున్న ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించేలా ప్రతీ ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని, పార్టీ కార్యక్ర మాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలని వివరించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు వీలైనంత వరకు ప్రజల్లోనే ఉండాలని పేర్కొ న్నారు. రైతుబంధు, రైతుభీమా, 24 గంటల ఉచిత విద్యుత్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్లు ఉచిత చేప పిల్లలు, సబ్సీడీ గొర్రెల పంపిణీ లాంటి తదితర స్కీములు ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు. దళిత వర్గాలు సగర్వంగా తలెత్తుకునేలా దళిత బంధు, దళిత బస్తీ అమలు చేస్తుందని, విద్య, వైద్య రంగాలకు నిర్మల్ జిల్లా కేంద్రంగా మారిందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తున్నామని, కార్పోరేట్ తరహా వైద్యసేవలు అందుతు న్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, బీఆర్ఎస్ నిర్మల్ జిల్లా ఇంచార్జి గంగాధర్‌గౌడ్, బీఆర్ఎస్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కొరిపెల్లి విజయలక్ష్మి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్లా వెంకట్‌రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రాజేంధర్, మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ధర్మాజి రాజేంధర్, మార్కెట్ కమిటి చైర్మెన్‌లు చిలుక రమణ, ఆశ్రిత రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముడుసు సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల కన్వీనర్ రాజేశ్వర్; బీఆర్ఎస్ నాయకులు అల్లోల గౌతం రెడ్డి, అల్లోల సురేంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సిపిఆర్ శిక్షణ కార్యక్రమానికి హాజరైన మంత్రి

**మొదటిపేజీ తరువాయి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో వైద్యశాఖ ఆధ్వర్యంలో లైఫ్ సేవింగ్ టెక్నిక్స్ సిపిఆర్‌పై గురువారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ సీపీర్‌పై అవగాహన కలిగి ఉండాలని మంత్రి తెలిపారు. ఆ సమయంలో సీపిఆర్ చేయడం వలన మనిషి ప్రాణాల్ని కాపాడవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్, ఏఎన్ఎంలు, పోలీసు, మున్సిపల్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## వెదురు ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాం

**మొదటిపేజీ తరువాయి :** జిల్లాలోని తిర్యాణి మండలం మంగి గ్రామ



పంచాయతీ కొలాంగూడ గ్రామస్థులు తయారు చేసిన ఆఫీస్ ఫైల్స్‌ను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. గ్రామస్థులు తాము వెదురుతో తయారు చేసిన 15 రకాల ఉత్పత్తులకు మార్కెటింగ్‌తో పాటు రుణ సదుపాయం కల్పించాలని కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మంగి, ముల్కల మంద సర్పంచులు రాయి సిడాం, సోయం శంకర్, ఉయిక అర్జుబాయి, గోవింద్, శిక్షకులు బురం చంద్రయ్య, బూరం శ్రీనివాస్, గ్రామస్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి బిజెపి యువ నాయకుడి ఆర్థిక సాయం అందజేత

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

మండలంలోని జగ్గాసాగర్ గ్రామానికి చెందిన వెనుగంటి నర్సయ్య కుమారుడు వేనుగంటి నిహాల్ లింపోమా క్యాన్సర్ అనే కొత్త రకం వ్యాధితో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న బిజెపి మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, బిజెపి యువ నాయకుడు సురభి నవీన్‌కుమార్ దృష్టికి తీసుకెళ్ళగా...స్పందించిన సురభి నవీన్‌కుమార్ రూ.10వేలను ఆర్థిక సాయంగా గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మారు జనార్ధన్‌రెడ్డి, దువ్వ శ్రీనివాస్, బోగ గంగాధర్, డబ్బా రమేష్, బద్ద లింగం, రాజశేఖర్, మల్లేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇక చాలు మీ పాలన

**మొదటిపేజీ తరువాయి :** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హాథ్ సే హాథ్ జోడో యాత్ర ఎనిమిదో రోజుకు చేరింది. గురువారం నాటికి 123 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ఝరీ గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్, పీసీసీ సభ్యులు గణేష్ రాథోడ్, జనరల్ సెక్రటరీ సరస్వతి ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క కేక్ కట్ చేయడం జరిగింది. తర్వాత దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సుఖ్‌దేవ్, భగత్ సింగ్, రాజుగురువలను 92వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించడం జరిగింది.

**--టీఎస్‌పిఎస్సి ప్రశ్నాపత్రం లీకేజీ సిగ్గుచేటు...**



టిఎస్‌పిఎస్సి లీకేజితో విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా మానసిక క్షోభకు గురయ్యారని దీన్ని పురస్కరించుకుని, రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రశ్నాపత్రాల లీకేజీ సర్వసాధారణమని, మాట్లాడడం, బాధ్యరహిత్యంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, అలాంటివారు మన రాష్ట్రాన్ని పాలించడం దురదృష్టకరమని ఆయన అన్నారు. లీకేజి వ్యవహారంలో బొర్డు చైర్మన్ సభ్యులను, సెక్రటరీలను వెంటనే తొలగించాలని బోర్డును నియామకం చేసిన ప్రభుత్వం పెద్దలు కూడా రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్సి పేపర్ల లీకేజీ పై ప్రశ్నించినందుకు పిసిసి అధ్యక్షున్ని సిట్ కార్యాలయానికి పిలిపించడం తీవ్రంగా ఖండిస్తున్నాను. పిసిసి అధ్యక్షున్ని సిట్ కార్యాలయం పిలిపించడం అంటే ప్రభుత్వంలో ఉన్న అసలు నేరస్తులను, పెద్లను కాపాడడం కోసమేనని, ఆరోపణలు చేసిన ప్రతిపక్ష నేతలను, నాయకులను భయపెట్టేలా



వారి గొంతు నులిమేల చేయడం నియంతృత్వ పోకడలకు నిదర్శనమని, సిట్ అధికారుల బెదిరింపులకు భయపడేది లేదని, ఎక్కడైనా దర్యాప్తు అధికారులకు సమాచారం కావాలంటే వారి వద్దకు వెళ్లి సమాచారాన్ని సేకరిస్తారు. జనాల్లోకి తప్పుడు సంకేతాలను పంపించడం కోసం పిలిపించినట్లు అనిపిస్తుంది. విద్యార్థుల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుందని తెలిపారు.

**---రైతులకు నష్టపరిహారం ఇవ్వని బిఆర్ఎస్...**

బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క సీజన్లో కూడా పంట నష్టపరిహారం ఇవ్వలేదని ప్రతిపక్షాలు చేసిన పోరాట ఫలితంగానే సీఎం కేసిఆర్ పంట పరిశీలనకు బయలుదేరాడని, ఇది ఎన్నికల కోసం, ఓట్ల కోసమేనని, తెలంగాణ తెచ్చుకుంది ప్రజల బాగు కోసం తప్ప కేసిఆర్ కుటుంబం కోసం కాదని 9 ఏళ్ళుగా నష్టపరిహారం ఇవ్వని మీ పాలన ఇక చాలు నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం కోసమే అధినాయకురాలు సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణను దోపిడి చేయడానికి కాదని ఘాటుగా విమర్శించాడు.

# వేసవిలో ఎండలపై అప్రమత్తంగా ఉండాలి

**- అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*



వేసవిలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. గురువారం రోజు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ప్రవీణ్‌కుమార్, అదనపు కలెక్టర్ రాంబాబులతో కలిసి రాబోయే రెండు మాసాలు ఎండల తీవ్రతలపై వివిధ శాఖల అధికారులు ఎంఆర్‌వోలు, ఎంపిడివోలతో ముందస్తు చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండలాల ఎంపిడివోలు, తహసిల్దార్‌లు నీటి తీవ్రత ఎక్కువగా ఎక్కడుందో వాటి వివరాలను సేకరించి నివేదిక సమర్పించాలని సూచించారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకునఇ ఉపాధిహామీ పనఉలు నిర్వహించే వారు, ప్రజలు ఉదయం 6.30 గంటల నుంచి ఉదయం 10 గంటల లోపు పనులు పూర్తి చేసుకోవాలన్నారు. మధ్యాహ్నం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావద్దని, అత్యవసరం అయితేనే తప్ప తగు జాగ్రత్తలతో బయటకు రావాలని తెలిపారు. జనం అధికంగా ఉన్న ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటి, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది కొరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఎన్ఆర్ఈజీయస్ సిబ్బందితో ఉదయం 10 గంటలలోపుగా, తిరిగి సాయంత్రం 4 గంటల తర్వాత పనులు నిర్వహించేలా చూడాలన్నారు. ప్రత్యేక షెడ్లను ఏర్పాటుచేయడం, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎండ తీవ్రతకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, వడదెబ్బ తగిలినప్పుడు చేపట్టవల్సిన చర్యలను గురించి ప్రజలకు అప్రమత్తం చేయాలన్నారు. నీటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తినట్లయితే సమస్య పరిష్కారించే వరకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్‌లు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి**

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండోదఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి అట్ల మహిపాల్‌రఎడ్డి గురువారం ప్రారంభించారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని రూపొందించారని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్ల అద్దాలు, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, మందులు అందజేస్తున్నారన్నారు. 18 ఏళ్ల పైబడిన ప్రతీ ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సరోజ, డాక్టర్ రాకేష్, మార్కెట్ చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిలు కర్ణ సాగర్‌రెడ్డి, ఇస్మాయిల్, పంచాయతీ సెక్రటరీ వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం అందించాలి

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



మండలంలోని వైకుంటాపూర్, తాంధ్ర, సాయినగర్, జామ్, ధని, అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్స్ ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపివో తిరుపతిరెడ్డిలు హాజయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని, అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పాలు, గుడ్లు, బాలింతలు, గర్భిణీలు తీసుకోవాలని అన్నారు. అలాగే బాలింతలు, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పిల్లలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గర్భిణీలకు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, పిల్లల ఎదుగుదలకు పాలు, గుడ్లు పెట్టడం ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. మొలకెత్తిన చిరుధాన్యాలు ఉపయోగపడు తాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ పద్మ, శివమ్మ, గంగామణి, కృష్ణ, వాణి, సునీత, లక్ష్మి, సెక్రటరీలు ఆశా వర్కర్లు, బాలింతలు, గర్భిణీలు, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతి

*కుభీర్, ప్రభాతవార్త :*



కుభీర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతిని గురువారం రోజున తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. కుభీర్ మండల తహసిల్దార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి వారు దేశం కోసం చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి.విశ్వంబర్, డిప్యూటీ తహసిల్దార్‌తోపాటు గిరిధవార్ సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్‌లతో పాటు ధరణి కంప్యూటర్ ఆపరేటర్ శివ, వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ ఆలయ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్‌లో గల రాధాకృష్ణ ఆలయ పున: నిర్మాణానికి రూ.50 లక్షల నిధుల వ్యయంతో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం రోజు శంకుస్థాపన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ నిర్వాహకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఆలయ పునర్నిర్మాణ పనులకు అంకురార్పణ

*ముధోల్, ప్రభాతవార్త :*



దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి, ఉత్తరాధికారి విధుశేఖర భారతీ తీర్థ స్వామి నిర్ణయించిన ముహూర్తం శుక్రవారం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి గర్భాలయ పున: నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులకు అంకురార్పణ చేయనున్నారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆదేశానుసారం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ పున: నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, టిఎస్ఐడిసి చైర్మెన్ సముద్రాల వేణుగోపాలచారి శుక్రవారం రోజు భూమిపూజ చేయనున్నారు. కృష్ణ శిలలతో గర్భాలయాలన్ని నిర్మించనున్నారు.

## చేపల మార్కెట్‌ను ఆకస్మికంగా తనిఖీచేసిన జిల్లా కలెక్టర్

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో 50 లక్షల ఐఎఫ్డిఎస్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న చేపల మార్కెట్‌ను గురువారం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేసి పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అనంతరం నూతన సమీకృత కలెక్టరేట్‌ను సందర్శించి ప్రతీ గదిలో నిర్మాణం పనులను పరిశీలించి గత వారానికి ఇప్పటికి పురోగతి కనిపించడం లేదని, పనులు మందకోడిగా సాగుతున్నాయని, పనులు వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో స్రవంతి, మున్సిపల్ కమీషనర్ రాజు, తహసిల్దార్ సుభాష్ చందర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌కు సన్మానం

*ముధోల్, ప్రభాతవార్త :*




ముధోల్ మండలానికి బదిలీపై వచ్చిన నూతన తహశీల్దార్ తుకారాంను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘం నాయ కులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహశీ ల్దార్‌కు శాలువకప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు డా.ఛాతరాజు దుర్గాప్రసాద్, సభ్యులు సునీల్, మల్లేష్, తిరుపతిగౌడ్, ముఫ్తి రైయిస్, బషీర్, పవన్, జాదవ్, నాగేష్, మాధవి, విజయ, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు సన్మానం

*ముధోల్, ప్రభాతవార్త :*



ముధోల్ మండల కేంద్రంలోని బొగడ వాడ కట్టు మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ముధోల్ తహసిల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన తుకారాంను సంఘం తరపున శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ తాలూకా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ల రమేష్‌తో పాటు మండల కార్యవర్గ సభ్యులు పడమటి సాయిలు, విడిసి సభ్యులు తెలగాడం భూమన్న, పెద్దకాపులు వెంకటాపురం గణపతి,రోళ్ల బాలాజీ, నాగోరావు, రాజన్న, రాజు, కిషన్, నాగన్న, రమేష్, లక్ష్మణ్, పోశెట్టి, సురేష్, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం ఆకస్మిక తనిఖీ డి.ఐ.ఈ.ఓ

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రంను డీ.ఐ.ఈ.ఓ.,శైలజ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గురువారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాల(బాలికల) పరీక్షా కేంద్రాన్ని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ఎం.లలిత కుమారితో డీఐఈఓ పరీక్ష గదులను, విద్యార్థులు పరీక్ష రాస్తున్న విధానాన్ని, పరీక్ష ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిఐఈఓ శైలజ మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు నీటి వసతి, మెడికల్ క్యాంపును, పోలీసు బందోబస్తును పరిశీలించారు. ప్రశ్నాపత్రాల ఎకౌంటును, పరీక్షల నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్‌లను పరిశీలించారు. అంతే కాకుండా అదనపు రిజిస్టర్లను మెయింటైన్ చేయడంపై సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. అదే విధమైన ఏర్పాట్లను పరీక్షల చివరి వరకు కూడా మెయింటైన్ చేయాలని సూచించారు. చీఫ్ సూపరిండెంట్ తెలియజేశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము మాథ్స్ 1బి, జూవాలజి, హిస్టరి సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహింపబడుతున్నదని, ఈపరీక్షా కేంద్రానికి 228 మంది విద్యార్థులకు 206 మంది విద్యార్థులు హాజరైనారని, 22 మంది విద్యార్థులు గైర్హాజరైనారని చీఫ్ సూపరిండెంట్ తెలియజేశారు. వారి వెంట పరీక్షా కేంద్రం డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సౌజన్య, సిబ్బంది పాల్గొన్నారు.

# విప్లవ సింహం భగత్‌సింగ్ ఆశయ బాటలో నేటి యువత పయనించాలి

**-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ పిలుపు**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి పట్టణంలోని రామ టాకీస్ సెంటర్‌లో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ, ఎఐఎఫ్డిఎస్, ఎఐఎఫ్డివై జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా 92వ వర్ధంతిని నిర్వహిచారు. అనంతరం జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి, బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి, నూనుగు మీసాల చిన్న వయసులోనే రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లతో కలిసి బ్రిటిష్ పార్లమెంట్ పైన బాంబుల వర్షం కురిపించి చిరునవ్వులు చిందిస్తూ ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించి యువతను విప్లవ బాటలో పయనించాలని, బానిసత్వాన్ని ఎదిరించాలని, బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి పారద్రోలే వరకు విశ్రమించొద్దని నినదించిన, ప్రభోధించిన వార కిశోరం, విప్లవ సింహం, యువతరానికి స్ఫూర్తి ప్రదాత భగత్‌సింగ్ అని ఆయన భౌతికంగా మన మధ్యలేకపోయిన ఆయన మరణం ఈ దేశంలో విప్లవానికి శంఖారావాన్ని పూరించిందని, యువతరాన్ని మేల్కొలిపిందని, చైతన్యాన్ని రగిలించిని, అన్ని వర్గాల ప్రజలను కదిలించిందని, ఎంతో మంది వీరులను, విప్లవకారులను ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసిందని, ఆనాటి అమరుల త్యాగ ఫలితమే ఈనాటి స్వాతంత్ర్యమని, కాని ఆ అమరుల కలలు ఈనాటి వరకు నెరవేరలేదని, అధికార మార్పు మాత్రమే జరిగిందని, తెల్లదొరలు పోయి నల్లదొరలు వచ్చారని, ప్రజల బ్రతుకుల్లో అనువంతైన మార్పు రాలేదని, పేదరికం, దోపిడి పోలేదని, విద్య, వైద్యం ఉద్యోగం, దున్నేవానికి భూమి, గిట్టుబాటు ధరలు, ఆడపిల్లలు జీవితాలకు భద్రత ఇంకెన్నో మరెన్నో సమస్యలు తీరే దారి కనుచూపుమేరలో కానరావడంలేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి, అవకాశవాద, ప్రజావ్యతిరేక పాలన వల్ల ఈ దేశంలోని బడుగు, బలహీన వర్గాలు రెక్కాడితేనే డొక్కాడే కష్టజీవులు, రైతులు, వ్యవసాయ కూలీలు, అన్ని వర్గాల ప్రజలు



ప్రతిరోజు పడరాని పాట్లు పడుతున్నారని, బ్రతుకు బండి లాగలేకపోతున్నారని, అందుకే అమరజీవి భగత్‌సింగ్ అందించిన స్ఫూర్తితో యువత నడుము కట్టాలని, పిడికిలెత్తాలని, ఈ దోపిడి పాలనకు చరమగీతం పాడాలని జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి సబ్బని రాజెంద్రప్రసాద్, ఎఐఎఫ్డివై జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేష్, ఎంసిపిఐ(యు) పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, ఎఐఎఫ్డిడబ్ల్యూ జిల్లా నాయకులు దుర్గం పెద్దలక్ష్మి, చిన్న లక్ష్మి, రాజశేఖర్, వంశీ, ఆకాష్, అరుణ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడితో మారిన ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు

**-ఎమ్మెల్యే అజ్మీరా రేఖాశ్యామ్ నాయక్**

జన్నారం, ప్రభాతవార్త



మన ఊరు మన బడితో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయని ఎమ్మెల్యే అజ్మీరా రేఖాశ్యామ్ నాయక్ అన్నారు. మన ఊరు మన బడి పథకంలో భాగంగా ముస్తాబు అయిన జన్నారం మండలంలోని చింతలపల్లె గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను గురువారం రోజున ఎమ్మెల్యే అజ్మీరా రేఖాశ్యామ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ మన ఊరు మన బడి పథకంతో ప్రభుత్వ పాఠశాల రూపు రేఖలు మారాయని మనకు విద్యనేర్పిన పాఠశాల, జీవితాన్ని ఇచ్చిన ఊరు బాగుంటేనే మన జీవితాలకు సార్థకం వుంటుందన్న ముఖ్య ఉద్దేశనయంతో మన ముఖ్యమంత్రి కేసిఆర్ మన ఊరు మన బడి అనే పథకం ప్రవేశపెట్టడాని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేసి విద్యార్థులకు అన్ని రకాల మెరుగైన వసతులు వుండేలా రూపొందించారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని వసతులు పిల్లల తల్లిదండ్రులకు వివరించి పాఠశాలో పిల్లల్ని చేర్పించే విధంగా ప్రయత్నం చేయాలని ఉపాధ్యాయులు సూచించారు. అనంతరం అదే గ్రామంలో 20 లక్షల సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వోజ్జల బుచ్చవ్వ లచ్చన్న, వైస్ ఎంపీపీ సూతరి వినయ్, పార్టీ అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి, ఎంపీటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు రియజోద్దిన్, కో ఆప్షన్ సభ్యుడు మునవర్ అలీ, జిల్లా అధికార ప్రతినిధి భరత్ కుమార్, ఎంఇఓ విజయ్ కుమార్, ముత్యం, సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు నాయక్, ఇప్ప రాకేష్, నర్సాగౌడ్, బివిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ దేశానికే ఆదర్శం

**-ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

మంచిర్యాల, ప్రభాతవార్త



కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకం దేశానికి ఆదర్శం అని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. గురువారం మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో 80మందికి కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ రూ.80,09,280/- విలువ గల చెక్కులను లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, పట్టణ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వచన కవితలకు ఆహ్వానం

మంచిర్యాల, ప్రభాతవార్త

తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై సచివాలయ భవనంపై తెలంగాణ అమరజ్యోతిపై వేరు వేరుగా వచన కవితా సంకలనాలను ప్రచురించడానికి కవులు, కవయిత్రులు, విద్యార్థుల నుండి వచన కవితలను ఆహ్వానిస్తున్నట్లు కవిత్వ సంకలనాలను సంపాదక మండలి సభ్యుడు, ప్రముఖ కవి గోపగాని రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. చరిత్రను అక్షరీకరించి రేపటి పుటల్లో భద్రపరిచే బాధ్యత కవులపై, విద్యార్థులపై వున్నదని తెలిపారు. ఈ మూడు అంశాలపై వేరువేరుగా 25 పంక్తులకు మించకుండా మార్చి 31వ తేదిలోపు వచన కవితలను 3440979882 నంబరుకు టెక్ట్స్ మెసెజ్ రూపంలో వాట్స్ అప్ చేయాలని, జిల్లాలోని కవులు, కవయిత్రులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞాప్తి చేశారు.

మంచిర్యాల వార్త

# పంచాయతీ పురస్కారాల ప్రధానోత్సవం

హాజీపూర్, ప్రభాతవార్త



జాతీయ పంచాయతీ రాజ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని గ్రామ పంచాయతీలకు పురస్కారాలను గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లకు అందజేశారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీలను ప్రకటించనున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీల్లోని తొమ్మిది అంశాలపై నిర్వహించిన కార్యక్రమంలో గుడిపేట గ్రామ పంచాయతీ మండలంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా నిలిచింది. ఆరోగ్యవంతమైన, స్వయం-స్థిరమైన, మౌళిక సదుపాయాలు, మంచి పాలన కలిగిన, మహిళ-స్నేహపూర్వక పంచాయతీ అనే అంశాలలో మొదటి స్థానం, సామాజిక రక్షణ గల పంచాయతీల అంశాలో ద్వితీయ స్థానంలో నిలిచినందున సర్పంచ్ లగిశెట్టి లక్ష్మీ-రాజయ్య, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, ఎంపిటిసి ఒడ్డె బాలరాజ్‌లను ఎంపిడిఓ అబ్దుల్‌హై, ఎంపిఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ మందపల్లి స్వర్ణలత-శ్రీనివాస్, వైస్ ఎంపీపీ బేతు రమాదేవిలు శాలువాలతో సన్మానించి మెమెంటో, ప్రశంసపత్రాన్ని అందజేశారు. వీరితో పాటు ఆయా అంశాలతో ప్రగతిని సాధించిన గ్రామల సర్పంచ్‌లను సన్మానించి, మెమెంటో, ప్రశాంస పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయా ఈజీఎస్ ఏపీఓ మల్లయ్య, మండల వ్యవసాయ అధికారిని మార్గం రజిత, మండల పశువైద్య అధికారులు డాక్టర్ సరిత, డాక్టర్ శాంతి రేఖ, గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మండల అధికారులు, నాయకులు బేర పోచయ్య, లగిశెట్టి రాజయ్య, మట్టపెల్లి సత్యనారాయణ రావు, పొట్టాల శ్రీశైలం గౌడ్, ఒలపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సర్ధార్ భగత్ సింగ్ 92వ వర్ధంతి

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



సర్ధార్ భగత్‌సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా గురువారం రోజు సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు అక్బర్ అలీ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భారత్‌లో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో అతను జన్మించాడు అని యుక్త వయస్సులోనే ఐరోపా విప్లవ ఉద్యమాలను గురించి చదివిన సింగ్ అరాజకవాదం, సామ్యవాదమునకు ఆకర్షితుడయ్యాడు అని అనేక విప్లవాత్మక సంస్థల్లో అతను చేరి. హిందూస్తాన్ గణతంత్ర సంఘం(హెచ్ఎస్ఆర్ఏ)లో ఒక్కో మెట్టు ఎక్కుతూ అనతికాలంలోనే అందులోని నాయకుల్లో ఒకడుగా ఎదిగిన అతను, ఆ తర్వాత దానిని హిందూస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘం(హెచ్ఎస్ఆర్ఏ)గా మార్చాడు అని వారు అన్నారు. భారత, బ్రిటన్ రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైలులో 64రోజుల నిరాహారదీక్షను చేపట్టడం ద్వారా సింగ్ విపరీతమైన మద్దతునుకూడగట్టుకున్నాడు అని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లాలాలజపతి రాయ్ హత్య నేపథ్యంలో ఒక పోలీసు అధికారిని కాల్చినందుకు అతను ఉరితీశారు అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయాల లింగయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, నక్క వెంకస్వామి, వనం సత్యనారాయణ, డిహెచ్‌పిఎస్ నాయకులు

# సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ జడ్పీ వైస్ చైర్మన్

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ మండలంలోని కోయవాగు గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు సీసీ రోడ్డు నిర్మాణాలకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రతీ పల్లెను అభివృద్ధి చేసే లక్ష్యంతో సీఎం కేసిఆర్ శ్రమిస్తున్నారని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ 30 లక్షల రూపాయల నిధులతో గ్రామంలో నాలుగు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ ఆదె రాజు, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శి గీత, మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, బీఆర్ఎస్ నాయకులు కలీం,హైమద్, పి.విలాస్,జి.రాజు,వెంకన్న,రవి,డి.వెంకన్న, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగించాలి

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**

భగత్‌సింగ్ వర్ధంతిని ఏఐటీయూఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్‌టియూ కార్యాలయంలో భగత్‌సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రి సత్యనారాయణ, ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం 23 సంవత్సరాల వయసులో భగత్ సింగ్ ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేశారని, చివరకు ఉరికంబాన్ని సైతం ఎక్కారని గుర్తు చేశారు. యువత అతన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలయాన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు పిడుగు శంకర్, బి.సుధాకర్, దుర్గం రవీందర్, జిల్లా కార్యదర్శి కె. మల్లేష్, నాయకులు జి.మోహన్ బాబు, సత్తర్ బేగ్‌లు పాల్గొన్నారు.



# పెట్రోల్ బంకులో పోన్‌పే సౌకర్యం కల్పించాలి

**తిర్యాని,ప్రభాతవార్త;**



తిర్యాని మండల కేంద్రంలోని పెట్రోల్ బంకులో పోన్‌పే, గూగుల్‌పే, తదితర ఆన్‌లైన్ బిల్లులు చెల్లింపులు లేకపోవడంతో వినియోగదారులు చాలా ఇబ్బందులకు గురవుతు న్నారు. గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పెట్రోల్ బంకులో కేవలం నగదుకు మాత్రమే పెట్రోల్,డిజిల్‌ను విక్రయిస్తుండడంతో అన్ని వేళల్లో నగదు తమదగ్గర లేకపోతుండడంతో తాము చాల అవస్థలకు గురికావాల్సి వస్తోందని వినియోగదారులు పేర్కొంటున్నారు.కాగా ఇక్కడ ఆన్‌లైన్ బిల్లులు చెల్లింపులు లేకపోవడంతో తాము చేసేది ఏమిలేక తమ అకౌంట్‌లో ఉన్న డబ్బులను ప్రైవేట్ వ్యక్తుల వద్దకు వెళ్ళి వారికి కమీషన్ చెల్లించి పెట్రోల్,డిజిల్‌ను కొనుగోలు చేస్తూ నష్టపోవాల్సి వస్తోందని వారు వినియోగదారులు పేర్కొంటున్నారు.కాగా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇప్పటివరకు బంకులో ఆన్‌లైన్ చెల్లింపుల సౌకర్యం కల్పించడంలో తీవ్రజాప్యం జరుగుతుందని ఆరోపణలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బంకులో ఆన్‌లైన్ చెల్లింపుల సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

# బీజేపిలో భారీగా చేరికలు

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను చూసి పలువురు బీజేపి పార్టీలోకి చేరుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అజ్మీర ఆత్మరామ్ నాయక్ తెలిపారు. గురువారం మండలంలోని తుంపెల్లి గ్రామ పంచాయతీ గూడెం ఘాట్ గ్రామం నుండి పలువురు బీజేపిలోకి చేరారు. ఈ సందర్భంగా బీజేపి జిల్లా ఉపాధ్యాక్షుడు విశాల్ ఖాండ్రే, బిజేపి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యాక్షులు జయరాజ్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు ఈదుల వాడ గణేష్, నాయకులు సిహెచ్ భీమయ్య శేఖర్,వెంకటేష్, కుమార్, పర్వతాలు, రమేష్, సాయి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# పొనకల్ వారసంతకు ఎనిమిది లక్షల పదిహేను వందల వేలం పాట

**జన్నారం, ప్రభాతవార్త**



పోనకల్ వారసంతను ఎనిమిది లక్షల పదహేను వందల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. 2023-24 సంవత్సరానికి గాను జన్నారం మండల కేంద్రంలో ప్రతి మంగళవారం జరిగే వారసంతకు అదే విధంగా ప్రతి రోజు జరిగే దినసంతకు గురువారం రోజున పోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జక్కు భూమేష్, కార్యదర్శి రాహుల్ ఆధ్వర్యంలో వేలం పాటను నిర్వహించారు. వేలం పాటలో దినసంతకు రెండు లక్షల ఎనభై ఆరువేల ఐదు వందల రూపాలయలకు అదేవిధంగా వారసంతకు గాను ఎనిమిదిలక్షల పదిహేను వందల రూపాయల పాట పాడి రెండు సంతలను ముడుగు ప్రవీణ్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, వార్డుసభ్యులు కడార్ల నర్సయ్య, గంగన్న, సత్తన్న, శ్రీకాంత్, బిల్ కలెక్టర్ అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్నులు వెంటనే చెల్లించాలి

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ అంజయ్య ఆధ్వర్యంలో గురువారం వార్డుల్లో మున్సిపాలిటిని వాహనానికి 'ఇంటి సామానులు జప్తు వాహనం' బ్యానర్ ఏర్పాటు చేసి మైక్ ద్వారా ఆస్తి పనులు చెల్లించాలని లేనట్లయితే ఇంటి సామానులు జప్తు చేయడం జరుగుతుందని ప్రచారం నిర్వచేశారు. ఆస్తి పన్నులు, నల్లా బిల్లులు, లైసెన్స్ ఫీసులు, షాపు రూం కిరాయిలు,2022-23 ఆర్థి సంవత్సరంలో బకాయిలు ఉన్న ఆస్తి పన్నులను వెంటనే చెల్లించాలని, బకాయిలు కట్టని వారికి నోటీసులు ఇచ్చి ఇంటి సామాన్లు జప్తు చేయడంతో పాటు నల్లా కనెక్షన్‌ను తొలగించడం జరుగుతుందని ప్రచారం నిర్వహించారు. ఈ నెల 31వ తేదీలోగా ఆస్తి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఓ బాపు, మున్సిపల్ ఆర్ఐ సుధాకర్, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా బలిదాన్ దివస్

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



భారత దేశాన్ని బానిసత్వం నుంచి విముక్తి చేసే పోరాటంలో తెల్లవారి కంటికి నిద్ర లేకుండా చేసిన వీర యోధులు భగత్‌సింగ్; సుఖదేవ్, రాజ్ గురులను ఉరి తీసిన రోజును బలిదాన్ దివస్‌గా నేరడిగొండ మండల కేంద్రంలో స్థానిక యువకుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసి చిన్న వయస్సులోనే ఉరికొయ్యను ముద్దాడిన మహనీయులు భగత్‌సింగ్, సుఖ్‌దేశ్, రాజ్‌గురులను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యుడు సాబ్లే సంతోష్ సింగ్, యూత్ నాయకుడు పవన్ కళ్యాణ్, ఉద్దల్‌సింగ్, ఓంకార్, వినోద్, తరుణ్, పవన్‌కుమార్, కిరణ్, రాథోడ్ కుఆమర్, సుందర్‌సింగ్, విష్ణు పాల్గొన్నారు

# జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**బెజ్జూర్, ప్రభాతవార్త :**



బెజ్జూర్ మండల కేంద్రంలో గురువారం జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా కార్యవర్గ సమావేశం తెలంగాణ ర్హా అధ్యక్షులు డా.సహెరాబాను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జొర్రీగల సందీప్, జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా గంగి నేని రామయ్య, జనరల్ సెక్రటరీగా చాటారి మహేష్, కార్యదర్శిగా కావుడే ఓం ప్రకాష్‌ను నియమించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానహ హక్కుల పరిరక్షణ సమితి హైదరాబాద్ సిటి ప్రెసిడెంట్ సదీప్ సుభాష్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పోనకల్, జన్నారం జిపిలకు జాతీయ పంచాయతీ అవార్డులు

**జన్నారం, ప్రభాతవార్త**



జాతీయ పంచాయతీ అవార్డులకు పోనకల్, జన్నారం జిపిలు ఎన్నికయ్యాయి. 2022 జాతీయ పంచాయతీ అవార్డులలో భాగంగా 9 విభాగాలలో ఒక్కొక్క విభాగంలో ఉత్తమ ప్రతిభ చూపించిన జన్నారం మండలంలోని పోనకల్, జన్నారం గ్రామపంచాయతీలు ఎన్నికావడంతో గురువారం రోజున మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో పోనకల్ సర్పంచ్ జక్కు భూమేష్, పంచాయతీ కార్యదర్శి రేగొండ రాహుల్‌లను అదేవిధంగా జన్నారం గ్రామ పంచాయతీ సర్పంచ్ గంగాధర్ గౌడ్, ఎంపీటీసీ రియజోద్దిన్‌లను ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రేఖశ్యామ్ నాయక్ సన్మానించి ప్రశాంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరోజన, ఎంపీడీఓ అరుణ రాణి, ఎంపీఓ రమేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# త్రుటిలో తప్పిన ప్రమాదం..

**-వ్యక్తిపై తెగిన పడిన ။కేవీ విద్యుత్ తీగలు**

**-సీపీఆర్ చికిత్సఅందడంతో బతికిన వ్యక్తి**

బోథ్, ప్రభాతవార్త:

మండలంలోని కుచులాపూర్ గ్రామానికి చెందిన మాడిగే నరేష్(28) గల వ్యక్తి మండల నుంచి సొంత గ్రామానికి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా ప్రధాన రహదారి పక్కనే ఉన్న 11కేవీ విద్యుత్ తీగలు ఆకస్మికంగా బైక్‌పై పడ్డాయి. ఆయనకు కరెంట్ షాక్ తగిలి స్పృహ కోల్పోయి పడిపోయారు. అటుగా వస్తున్న గ్రామస్తులు షాక్ తగిలిన వ్యక్తికి ఆస్పత్రికి చేరుకునే వరకు సీపీఆర్ చేస్తూ నోట్లో నోరు పెట్టి శ్వాసను ఇచ్చి నిండు ప్రాణాలను కాపాడారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా నరేష్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డదాని వైద్యులు తెలిపారు.సంఘటన స్థలంలో ఉన్న విద్యుత్ సిబ్బందిని వివరణ కోరగా విద్యుత్ స్తంభానికి ఉన్న ఇన్సులేటర్ పాడై విద్యుత్ తీగ జరిపడడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఏదేమైనా ఇప్పుడున్నది వేసవి ముందు టెండులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ముందు జాగ్రత్తగా



విద్యుత్ తీగలకు ఆనుకొని ఉన్న చెట్లను తొలగించాలని ఎవరైనాన ఫోన్ చేస్తే నిర్లక్ష్యం వహించకుండా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఛలో కొత్తగూడెం పోస్టర్ విడుదల

బోథ్, ప్రభాతవార్త:



ఏప్రిల్ 6,7,8 తేదీలోలన భద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించనున్న ఆదివాసీ తొమ్మిది తెగల సమ్మేళనను ఉమ్మడి జిల్లా ఆదివాసీ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసీ తొమ్మిది తెగల సమన్వయ కర్త చెంచు రామకృష్ణ పిలుపునిచ్చారు.గురువారం ఈసందర్భంగా నిర్మల్ జిల్లా మామడ మండలంలోని రచ్చకోట గ్రామంలో పోస్టర్స్ విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఆదివాసీల మనుగడకు మరోసారి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరిని తెగలు సంఘాలు రాజకీయాలకు అతీతంగా జాగృతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని విద్యార్థి యువజన ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో ఈనెల 25వ తేదీన నిర్వహించే తొమ్మిది తెగల సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ, ఆధార్ సొసైటీ పెద్దలు సెడ్మాకి గొద్రు, మనోహర్, అడ్వకేట్ పంద్రం శంకర్, కుర్సెంగా తానాజీ, ఈశ్వర్, కొట్నాక్ విజయ్, చట్ల అశోక్, మడావి లాల్‌దేవ్, సర్మేడి భీంరావు, స్వామి, కోరికటికల్ సర్పంచ్ ఆత్రం నగేష్ పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి

బోథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని భగత్‌సింగ్ చౌక్‌లోని భగత్‌సింగ్ విగ్రహానికి బీజేపీ కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసి చిన్న వయస్సులోనే ఉరికొయ్యాను ముద్దాడిన మహనీయులు భగత్‌సింగ్,సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతి సందర్భంగా వారి పోరాటాలను బలిదానాలను స్మరించుకుంటూ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునారంకితం కావాలని కోరారు. వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వోబీసీ బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి తూము సూర్యం, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట భూమేశ్, బీజేవైఎం నాయకులు సోలంకి సాయికిరణ్, సాయి భరత్, రోహిత్, సాయి, రాజు, తూము సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌పై నుంచి పడి వృద్ధుడు మృతి

జైనథ్, ప్రభాతవార్త:

జైనథ్ గ్రామ సమీపంలో ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ బ్రిడ్జి దగ్గర గురువారం ఉదయం బైక్ పై నుంచి పడి బాబారావు జనార్ధన్(60) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాబారావు జనార్ధన్ పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలోని గొన్నా గ్రామానికి చెందిన వారు. ఆతను బేల మండలం నుంచి జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్‌కు స్కూటీ (ఎంహెచ్29 ఏఎఫ్ 9324) వాహనంపై వెళ్తుండగా కింద పడడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు జైనథ్ మండల ఏఎస్సై ఆత్మరామ్ శవ పంచనామా నిర్వహించారు. ఆయన జేబులో గల రూ.10,400, ఆధార్ కార్డును తీసుకొని శవ పరీక్ష నిమిత్తం జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై ఆత్మరామ్ తెలిపారు.

## దళిత యువకుడిని హత్య చేసిన అగ్రకుల దూరహంకారులను శిక్షించాలి

**- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టిస్కైలాబ్ బాబు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లా తొండంగి మండలంలోని శృంగ వృక్షం గ్రామంలో దళితవాడపై దాడి చేసి, నడిపల్లి రాము అనే యువకుడిని హత్య చేసిన ఆధిపత్య దూరహంకారులను ఆరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు డిమాండ్ చచేశారు. గురువారం ఆదిలాబాధ్ కేవీపీఎస్ జిల్లా నాయకత్వ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షుడు జితేందర్ పవార్ అధ్యక్షతన సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడారు. కాకినాడ జిల్లా తొండంగి మండలంలోని తొండంగి గ్రామానికి చెందిన దళిత యువకుడు నడపల్లి రామని శృంగవృక్షం గ్రామంలో మార్చి 21న తేదీ రాత్రి దాడి చేసి హత్య చేసిన ఆధిపృత దూరహంకారులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం ఆరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రేంజర్ల ప్రవీన్ పవానర్, జితేందర్, జిల్లా ఉపాధ్యక్షులు జి. స్వామి, జిల్లా కమిటీ సభ్యులు స్వామి, రాహుల్ పాల్గొన్నారు.

## ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం పర్యటన

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని వరద ముంపు గ్రామాలైన కోరట, చేనుక, పెండల్‌వాడ, డోలార, సాంగ్వి గ్రామాలలో గురువారం ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం పర్యటించింది. ఈసందర్భంగా బృందం ఇన్స్‌పెక్టర్ సుజిత గాఫ్ జైనథ్ మండల తహసీల్దార్ రాఘువేంద్రరావు, ఏఓ వివేక్‌తో కలిసి వరదలు వస్తే ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తపై వివరించారు. భవిష్యత్‌లో వరదలు వస్తే ప్రజల ప్రాణ నష్టం జరగకుండా, పంట నష్టం జరగకుండా వారితో పలు అంశాలపై వివరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రాఘువేంద్రరావు, ఏవో వివేక్, ఆర్ఐ నితిన్, భీంపూర్ ఎస్సై రాధిక, ఏఈఓ తౌసిఫ్,ఏఎస్సై ఆత్మారం,పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## కజ్జర్ల గ్రామం అవార్డులతో ప్రభంజనం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండల స్థాయి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ అవార్డులు పొందిన గ్రామ పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు అవార్డు పత్రాన్ని అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. తలమడుగు మండలంలోని 28 గ్రామ పంచాయతీలలో కజ్జర్ల, ఉండం, రుయ్యాడి, తలమడుగు, ఖోడద్, సుంకిడి, వీటిని మండల దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ పురస్కారాల్లో తొమ్మిది తీరుల్లో ఈ పంచాయతీలు ఆయా రంగాలల్లో ఎక్కువ మార్కులతో ముందంజలో ఉన్నందున ఈ అవార్డులు రావడం జరిగిందని ఎంపీడీఓ రామాకాంత్, ఎంపీఓ దిలీప్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ అవార్డు పొందిన గ్రామ పంచాయతీల కాకుండా మిగితా గ్రామ పంచాయతీలు కూడా వాటిని ఆదర్శంగా తీసుకొని జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో మన మండలానికి మంచి గుర్తింపును తీసుకు రావాలని సూచించారు. మండల స్థాయిలో కజ్జర్ల గ్రామం అత్యదిక అవార్డులను వీరిని పలువురు అభినందించారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణంలక్ష్మీ రాజేశ్వర్, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీడీఓ రమాకాంత్, ఎంపీఓ దిలీప్‌కుమార్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## మైనార్టీ సబ్సిడీ లోన్ల లక్కీడ్రా

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

మైనార్టీ సబ్సిడీ లోన్‌లను ప్రభుత్వం అందించగా తలమడుగు మండల కేంద్రంలో గల రైతు వేదికలో తలమడుగు మండలానికి నాలుగు సబ్సిడీ




లోన్లు మంజూరయ్యాయి. మండలంలోని పలు గ్రామాలకు చెందిన మైనార్టీలు 85 మంది సబ్సిడీ లోన్లకు దరఖాస్తులు చేసుకోగా గురువారం వారి అందరి ముందు ఎంపీడీఓ రామాకాంత్, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీపీ కళ్యాణం లక్ష్మీల సమక్షంలో 85 మంది పేర్ల చిట్టీలను రాసి వాటిని ఒక డబ్బాలో వేసి నాలుగు చిట్టీలను తీయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా లక్కీ డ్రాలో వెళ్లినటువంటి నాలుగు చిట్టీలతో పాటు మరో రెండు చిట్టిలను కూడా తీశారు. ఎందుకుంటే పైన తీసిన నాలుగు చిట్టిలలో ఏదైనా అనివార్య కారణాల వల్ల వాళ్లకు సబ్సిడీలో రాలేని పరిస్థితి నెలకొనప్పుడు ఈ ఇద్దరిలో ఎవరికన్నా ఒకళ్లకు ఆ సబ్సిడీ లోన్ వర్తిస్తుందని మండల ఎంపీడీఓ రమాకాంత్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సుంకిడి బ్యాంక్ మేనేజర్ రాజు, తలమడుగు బ్యాంక్ స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## సర్పంచులు, కార్యదర్శులకు ఘన సన్మానం

బోథ్, ప్రభాతవార్త:



మండల ప్రజా పరిషత్ స్థానిక ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ పంచాయతీ అవార్డుల కోసం ఎంపికైన గ్రామ పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులను గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి, ఏపీఓ, సర్పంచుల సంఘం అధ్యక్షులు బండారి శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జోన్ పోలీస్ ఆధ్వర్యంలో శాంతి సమావేశం

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల పరిధిలోని మంచిర్యాల జైపూర్ బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిదిలోని ముస్లిం, హిందూ మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశాన్నిమంచిర్యాల డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రారంభమవుతున్న రంజాన్ మాసంతో పాటు ఈ నెల చివరిలో వస్తున్న శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి పండు గలను జిల్లాలో ఎన్నో ఏళ్లుగా మతాలకు అతీ తంగా గౌరవించి ప్రతి పండుగను సోదర భావతంతో శాంతియుతంగా జరుగుతుందని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరూ పోలీస్ వారికి సహకరించాలని మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్, అందరికి సూచించారు. జిల్లా పరిధిలో ప్రతి ఒక్కరు సోదర భావం కలిగివుండి శాంతియుత వాతావరణంలో మీడియలో వచ్చే వదంతుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అసత్య వార్తలను నమ్మి ప్రచారం చెయ్యవద్దని కోరారు. ఏ సమస్య వచ్చిన స్పష్టంగా మత పెద్దలు, పోలీస్ వారి దృష్టికి తీసుకురావాలని కోరారు. పోలీసు శాఖ పరంగా చేపట్టాల్సి న విధులు నిర్వర్తించడంతో పాటు పోలీసు శాఖకు సహకరించాలని డిసిపి కోరారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉండే సమస్యలకు పరిష్కారమార్గం చూపిస్తామని హామీ ఇచ్చారు. సోషల్ మీడియాలో మతాలను గాని, ఒకరినొకరు వ్యక్తి గతంగా కించపరుస్తూ గాని, అసత్యపు పుకార్లను సృష్టించి ఎవరైనా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. సమాచారం అందించిన వెంటనే సమస్యను పరిష్కరిస్తాం అని తెలిపారు. పుకార్లు నమ్మవద్దని తెలిపారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోరాదని, చట్టానికి ఎవకూ అతీతులు కాదని, అనవసర ఉద్రిక్తతలకు కారణమైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసు కోవడం జరుగుతుందని హెచ్చ రించారు. సమావేశంలో మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి, జైపూర్ ఏసీపీ నరేందర్, బెల్లంపల్లి ఏసీపీ సదయ్య, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ రాజు, మంచిర్యాల రూరల్ సిఐ సంజీవ్, మతపెద్దలు ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో వేసిన గూడారాలను తొలగించాలి

**-కబ్జా చేసుకున్న భూమిని స్వాధినం చేసుకుంటేనే స్థలాన్ని ఖాళీ చేస్తాం**

జన్నారం, ప్రభాతవార్త



ప్రభుత్వ భూమిలో వేసిన గుడారాలను

తొలగించాలని రెవెన్యూ అధికారులు గ్రామస్థులను ఆదేశించడంతో కబ్జా చేసుకున్న భూమిని స్వాధీనం చేసుకుంటేనే స్థలాన్ని ఖాళీ చేస్తం అని గ్రామస్థులు అన్నారు. జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 138,139లో గల ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన ఇద్దరు అధికార పార్టీ నాయకులు కబ్జా చేసుకున్నారని ఆ భూమిని ప్రభుత్వం స్వాధినం చేసుకునే అంతవరకు ఐటిఐ కళశాల స్థలాన్ని ఖాళీ చేసే ప్రసక్తే లేదని కిష్టాపూర్ గ్రామస్థులు గురువారం ఆందోళనకు దిగారు. గ్రామంలోని ఇల్లు, భూమిలేని నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ ఐటిఐ కళావాల భవనానికి కేటాయించిన స్థలంలో చీరలతో గుడారాలను వేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ కిషన్ హుటాహుటిన రెవెన్యూ అధికారులతో సంఘటన స్థలానికి వెళ్లారు. ఇది ప్రభుత్వ స్థలమని కాబట్టి వెంటనే గుడారాలను తీసేసి ఖాళీ చేయాలని గ్రామస్థులను కోరగా, వారు తహసిల్దార్‌తో వాగ్వివాదానికి దిగారు. ప్రభుత్వ భూమిని ఇద్దరు నాయకులు కబ్జా చేస్తే మీకు కనబడటం లేదా పేదవారిమైన మేము ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటే మమ్ములను ఖాళీ చేయమనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. దీంతో తహసిల్దార్ కిషన్ 10 రోజుల సమయంలో విచారణ జరిపి అక్రమంగా పట్టా అయినటువంటి భూమిని వెంటనే స్వాధీనం చేసుకుంటాం మీరు వెంటనే భూమిని ఖాళీ చేసి వెళ్లిపోవాలని వారికి సూచించారు. ఆర్ఐ భానుచందర్, రెవెన్యూ అధికారులు సుధాకర్, అదనపు ఎస్సై తానాజీ నాయక్ పోలీస్ అధికారులు గ్రామస్థులు సత్యం, వాసాల నరేష్, గట్టు మహేష్, మాజీ సర్పంచ్ సీదార్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పురస్కార గ్రహీతలకు ఘన సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ స్టేట్ వికాస్ పురస్కారాలలో భాగంగా గ్రామాలలో ఉత్తమ పనితీరు కనబరిచిన వివిధ విభాగాలలో నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని ఐదు గ్రామపంచాయతీలు జిల్లా స్థాయికి, 9 గ్రామపంచాయతీలు మండల స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీ పురస్కారాలకు ఎంపికైన నేపథ్యంలో గురువారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపిడివో కార్యాలయం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్‌లను, పంచాయతీ కార్యదర్శులను, మల్టీ పర్పస్ వర్కర్లను ఘనంగా సన్మానించారు. మండలంలోని బన్సపెల్లి గ్రామపంచాయతీకి 5 పురస్కారాలు రాగా, దిలావర్‌పూర్ గ్రామానికి 2, గుండంపల్లికి 3, కాల్వకు 2, మాడేగాంకు 3, మాయాపూర్ గ్రామానికి 1, న్యూ లోలంకు 5, సాంగ్వీకి 3, సిర్గాపూర్ గ్రామానికి 3 ఉత్తమ పురస్కారాలు లభించాయి. ఈసందర్భంగా ఉత్తమ పురస్కారాలు అందుకోబోతున్న సర్పంచ్‌లను, గ్రామపంచాయతీ కార్యదర్శులను శాలువ, మెమోంటోతో ఘనంగా సన్మానించారు. అనంతరం డిపివో మాట్లాడుతూ పురస్కారాలను ఒక బూస్టర్‌గా వాడుకుని గ్రామాలను మరింత అభివృద్ధి చెందేలా కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అక్షర అనీల్, ఎంపిడివో మోహన్, ఎంపివో అజీజ్‌ఖాన్, ఏపివో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, మల్టీ పర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

ఆత్మకూర్ఎస్, మార్చి 23, ప్రభాతవార్త:



పోలీస్ స్టేషన్‌లో తనిఖీలలో భాగంగా ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ గురువారం తనిఖీ చేశారు. అందులో బాగంగా పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న స్టేషన్ రికార్డ్స్, కేసుల నమోదు స్థితిగతులు, గ్రామ రిజిస్టర్స్, సస్పెక్ట్ షీట్స్, స్టేషన్ భౌగోళిక స్థితిగతులు, కేసుల నమోదు, పోలీస్ స్టేషన్ నందు పంక్షనల్ వర్టికల్ అమలు మొదలు అంశాలను ఎస్పీ పరిశీలించడం జరిగింది. ముందుగా సిబ్బంది యొక్క కవాతును, సిబ్బంది యొక్క యూనిఫాం, కిట్టు సామాగ్రిని తనిఖీ చేయడం జరిగింది. అనంతరం సిబ్బంది యొక్క సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అపరిచుల గురించి సమాచారాన్ని సేకరించే విధంగా ప్రజలతో అనుసందానం కలిగి ఉండాలని కోరారు. ఎస్పీ వెంట సీఐ సోమ్ నారాయణ్‌సింగ్, స్పెషల్ బ్రాంగ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించాలి

దంతాలపల్లి, మార్చి 23, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల పర్యటనల నేపథ్యంలో ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించాలని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ.. అర్ధరాత్రి నాయకులను అరెస్ట్ చేయడం ఏంటని, అధికారపార్టీకి ఎందుకు ఇంత భయం అని ప్రశ్నించారు.

# వేంపల్లి మేకల మండి వేలం పాట

హాజీపూర్, ప్రభాతవార్త

మండలంలోని వేంపల్లి గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న మేకల మండి వేలం పాటను గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. గత నాలుగు రోజుల క్రితం నిర్వహించిన వేలంపాటలో పాడిన వ్యక్తులు పాటలో పాడిన డబ్బులను గ్రామ పంచాయతీ కార్యాలయానికి చెల్లించక పోవడంతో తిరిగి గురువారం వేలం పాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో 45,20లక్షలకు అంబటి రంజిత్ వేలం పాటను పాడారు. రెండవ పాట దారునిగా 45లక్షలకు అప్పాసు ప్రశాంత్ పాటను పాడారు. కాగా మొదటి పాటదారుడు 24 గంటలలోగా డబ్బులు చెల్లించకపోతే రెండవ పాటదారుడు 45లక్షల రూపాయలను గ్రామ పంచాయతీకి చెల్లించాల్సి ఉంటుంది. ఒక వేళ ఇరువురు పాటదారులు డబ్బులు చెల్లించకపోతే వారు కట్టిన డిపాజిట్‌ను రద్దు చేస్తామని ఎంపిఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ వేలం పాటలో గ్రామ సర్పంచ్ ఓలపు శారద-రమేష్, ఉపసర్పంచ్ బొడ్డు స్వరూప, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సత్తు ప్రతిభతో పాటు పలువురు పాటదారులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలు ఆలయాలు

**-ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

మోతె, మార్చి 23, ప్రభాతవార్త:



సంస్కృతిక, సాంప్రదాయాలకు నిలయాలు ఆలయాలని స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మోతె మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ శంకుస్థాపన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నటువంటి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలకు దానధర్మాలు చేయడం మహాభాగ్యం అన్నారు. సమాజంలో మానవ సంబందాలు నైతిక విలువలు ఆలయాల పరిరక్షణతోనే పెంపొందుతాయి అని, ఆద్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, దేవాలయ నిర్మాణ పనులు త్వరగతిన పూర్తి కావాలని, ఆయన ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణాలకు తన వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ లింగారెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, జాన్ పాషా, శంకర్, పల్సు మల్సూర్, దారమళ్ల వెంకన్న, సర్పంచ్ల ఫోరం అద్యక్షులు నరసింహారావు, సర్పంచ్ అలువేలు నారాయణరెడ్డి, ఎంపీటీసీ విద్యవతి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నకిరేకంటి మల్లయ్య, జిల్లెపల్లి ముత్తయ్య, వెంకటేశ్వర్లు, దేవుల మద్ది మధుసుదన్‌రెడ్డి, సంజీవరెడ్డి, నగేష్, గుల్ల శ్రీను, రమేష్, గంగులు, గాంధీ, కొండా వెంకన్న, వెంకటేశ్వర్లు, బి. వెంకన్న, దేవుల సుందర్, రాము, నవీన్, సాయి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

నర్సింహులపేట, మార్చి 23, ప్రభాతవార్త



డోర్నకల్ నియోజకవర్గంలోని కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం మండలంలోని రూప్లాతండా శివారుకు చెందిన గుగులోతు ద్వాలీ (70) మృతి చెందటంతో మృతురాలు భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి, కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వైస్ ఎంపిపి దేవేందర్ నాయక్, బిఅర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు సురేష్, ఉప సర్పంచ్ నగేష్, నాయకులు లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్

**-ఎమ్మెల్యే జోగురామన్న**

**- అభివృద్ధి పనులకు శంకు స్థాపన**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దూరం చేసి, వారికి అన్ని విధాలా అండగా నిలుస్తున్న వారికే ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు ఉంటుందని, అన్ని వర్గాల ప్రజలకు చేదోడుగా నిలుస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. పట్టణంలోని 23వ వార్డు పరిధిలో యాభై లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి ప్రారంభించారు. ముందుగా కాలనీకి వచ్చిన ఎమ్మెల్యేకు డప్పు చప్పుళ్ల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పనులకు సంబంధించిన శిలా ఫలాకాన్ని ఆవిష్కరించారు. ఈమేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెండు వందల మంది లబ్దిదారులకు పెన్షన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అంతకు ముందు వార్డులో చేపడుతున్న అభివృద్ధి పనులకు గాను హర్షం వ్యక్తం చేస్తూ స్థానికులు కార్యక్రమ అతిథులను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 23వ వార్డులో ఇప్పటి వరకు మూడు కోట్ల ఇరవై లక్షల రూపా యలు విలువైన పనులు చేపట్టామన్నారు. మరో కోటి ఇరవై లక్షల నిధులను వార్డు అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. ఈకార్య క్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కౌన్సి లర్లు పందిరి భూమన్న, అశోక్ స్వామి, సంద నర్సింగ్, ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, కో ఆప్షన్ ఇజ్జగిరి సంజయ్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**... ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు రుణాలను ఇవ్వడమే కాకుండా వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతుందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని జూబ్లీ మార్కెట్‌లోని సహకార సంఘం కార్యాలయంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో మంజూరైన నూతన ట్రాక్టర్ ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అరిగెల మల్లికార్జున్, జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ హైమద్, వైస్ చైర్మన్ ప్రహ్లద్, మండలంలోని ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన వెదురు హస్తకళ ఉత్పత్తిదారులు

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మారుమలూ ప్రాంతమైన తిర్యాణి మండలం లోని మంగి, కోలాం గూడలో హస్తకళ వెదురు ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. సంస్కృతి సాంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను, దేవతల విగ్రహాలను, కళాఖండాలను గృహ అలంకారణ, మొదలైన మాన అవసరాలైన హస్తకళ రూపాలను మంగి కళాకారులు చేతి నైపుణ్యతంఓ తయారు చేస్తున్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పి సురేష్‌కుమార్‌ను కలిశారు. మార్కెటింగ్ పరంగా జిల్లా పోలీసువాఖ నుండి సాయం అందిస్తామని ఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సిఐ సుధాకర్, కొలాం గూడ ఉప సర్పంచ్ బుజ్జిరావు, తేకం చిన్ను, తేకం మారు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ వాసికి రవీంద్రభారతిలో సన్మానం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో తన గళంతో శ్రోతలను ఆకట్టుకునే నిర్మల్ పట్టణం వాస్తవ్యులు రేడియో వ్యాఖ్యత మడిపల్లి దక్షిణామూర్తిని హైదరా బాద్ రవీంద్రభారతిలో జరిగిన శ్రీ శోభకృత్ ఉగాది ఉత్సవాల్లో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను మంత్రి అభినందించారు.

## పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం

**.. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



పేదిండి ఆడ బిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం వరంలా మారిందని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణంలో లబ్దిదారులకు మంజూరూన 210 కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసిఆర్ సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పకథం పెండ్లిలు చేసుకున్న ఎంతో మంది ఆడబిడ్డలకు ఆసరాగా నిలుస్తుందని అన్నారు. ఆడపిల్ల ఉన్న ఇంట్లో అప్పులు చేసి పెండ్లీలు చేసిన రోజుల నుండి ప్రభుత్వం ఇచ్చే పెళ్లి కానుకతో మంచి సంబంధం కుదుర్చుకుని అప్పు లేకుండా సంతోషంగా పెళ్లి చేసే రోజు తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు మనమంతా రుణపడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకంలో ఆడపిల్లల పెళ్ళిళ్లకు ఆర్థిక భరోసా

**... ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎవరూ అడగకుండానే ప్రజల బాధతలు అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలతో ఆడపిల్లలకు మేనమామలాగ రూ. 1లక్షల116 ఆర్థిక సాయం అందిస్తున్నారని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జన్కపూర్‌లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 117 కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ కింద మంజూరైన చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, మార్కెట్ కమిటి చైర్మన్ గడవేణి మల్లేష్, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ హైమద్, తహసీల్దార్, ఎంపీడీఓ, మండలలోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## దీన్ దయాల్ అవార్డుకు ఎంపికైన జైనథ్ గ్రామ పంచాయతీ

జైనథ్, ప్రభాతవార్త:



దీన్ దయాల్ ఉపాధ్యాయ ఉత్తమ గ్రామ పంచాయతీ మండల స్థాయి అవార్డుకు జైనథ్ గ్రామ పంచాయతీ ఎంపికైంది. ఆదిలాబాద్ ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్పంచ్ దుమాల దేవన్నకు, సెక్రటరీ ముజీబ్‌ఖాన్‌ను శాలువా కప్పి మెమోరండం అందజేశారు. అనంతరం పూల బొకెతో ఘనంగా సన్మానించారు. జైనథ్ గ్రామానికి ఉత్తమ నేషనల్ గ్రామా పంచాయతీ అవార్డు (హెల్తీ పంచాయతీ) కావడం చేత ఎమ్మెల్యే జోగురామన్న వారిని సన్మానించారు. వారి వెంట ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ సుదర్శన్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆడేల్లు, నాయకులు లక్ష్మన్నయాదవ్, మాజీ ఎండోమెంట్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, లక్ష్మన్నలు, ఎంపీడీఓ గజానంద్‌రావు, ఎంపీఓ వెంకటరాజు పాల్గొన్నారు. సదుపాయాలు, సామాజిక భద్రత, సుపరిపాలన, మహిళా స్నేహపూర్వకం, జీవనోపాధి, ఆరోగ్యం, పచ్చదనం పరిశుభ్రత, సరిపడ నీటి వనరులు, మౌలిక సదుపాయాలు, పిల్లలతో స్నేహపూర్వకము వంటి తొమ్మిది విభాగాల్లో ఉత్తమంగా నిలిచిన గ్రామాలను ఎంపిక చేసి ప్రశంస పత్రాలు అందుకున్నారు. అలాగే జైనథ్, బహదూర్పూర్; పెండల్‌వాడ, సాంగి(కె), కాప్రీ, నిరాల, సావాపూ్, కాన్పామేడి సీ, సిరసన్న, మాండగాడా, గిమ్మ ఈ 12 గ్రామ పంచాయతీలకు ఉత్తమ అవార్డు లభించింది. సెక్రటరీల మనోధైర్యం, సర్పంచుల ప్రోద్బలం, వార్డుమెంబర్‌ల సహాయ సహకారాలు ప్రజల అండదండలు వీరందరితో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులను గెలుచుకున్నారు.

## దీన్ దయాల్ అవార్డులు అందజేత

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని ఆయా గ్రామా పంచాయతీ సర్పంచులకు దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ రాష్ట్ర వికాష్ అవార్డులను గురువారం జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్ అందజేశారు. ఈ సందర్భంగా 16 గ్రామ సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, ఎంపీడీఓ అబ్దుల్ సమద్, ఎంపీఓ శోభన, ఎంపీటీసీలు పండరి, భీమ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బలిదాన్ దివస్

నేరడిగొండ, ప్రభాతవార్త:



భారత దేశాన్ని బానిసత్వం నుంచి విముక్తి చేసే పోరాటంలో తెల్లవారి కంటికి నిద్ర లేకుండా చేసిన వీర యోధులు భగత్‌సింగ్; సుఖదేవ్, రాజ్ గురులను ఉరి తీసిన రోజును బలిదాన్ దివస్‌గా నేరడిగొండ మండల కేంద్రంలో స్థానిక యువకుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసి చిన్న వయస్సులోనే ఉరికొయ్యను ముద్దాడిన మహనీయులు భగత్‌సింగ్, సుఖ్‌దేశ్, రాజ్‌గురులను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యుడు సాబ్లే సంతోష్ సింగ్, యూత్ నాయకుడు పవన్ కళ్యాణ్, ఉద్దల్‌సింగ్, ఓంకార్, వినోద్, తరుణ్, పవన్‌కుమార్, కిరణ్, రాథోడ్ కుఆమర్, సుందర్‌సింగ్, విష్ణు పాల్గొన్నారు.